18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 30 నవంబరు 2024 పేజీలు 8

## భారత్ నెట్ పథకం నిర్వహణకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపిలో భారత్ నెట్ పథకం నిర్వహణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా హై స్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్ధంగా ఉన్న గ్రామాలు, గత ఐదేళ్లలో కేటాయించిన, వాడిన నిధులు, లబ్ధిదారులు, అన్ని గ్రామాల్లో ఏర్పాటుపై చర్యలు, ప్రజల అవగాహనకు చేస్తున్న ప్రచార కార్యక్రమాలు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వివరణ ఇచ్చారు. గ్రామీణ, మారు మూల ప్రాంతాలలో సరసమైన ధరలకు హై స్పీడ్ ఇంటర్‌నెట్, బ్రాడ్ బాండ్ సదుపాయం అందించడం భారత్ నెట్ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. హై స్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్ధంగా ఉన్న గ్రామ పంచాయతీలు దేశం మొత్తంలో 2,14,283 వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 12,955 ఉన్నాయి. ప్రకాశం జిల్లాలో 718 ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో

మిగతా 3లో

# "ఆదాయం వైపు అడుగులు వేస్తోంది"

- ప్రజల నుంచి వినతుల స్వీకరణ
- తక్షణ పరిష్కార దిశగా అధికారులకు ఆదేశాలు
- గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం
- చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న అనేక పరిశ్రమలు
- సంపద సృష్టించడం తెలియకనే అప్పుల కుప్ప
- చంద్రబాబు నాలుగు నెలల పాలనలోనే 60 వేల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

కొరిశపాడు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం కొరిశపాడు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో మంత్రి పాల్గొన్నారు. పంచాయతీకి కేటాయించిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అటువంటివి జరగవని పేర్కొన్నారు. ప్రతి రూపాయి పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు.

### గ్రామాల్లో తాగునీటి, పారిశుద్ధ్య పనులు

కొరిశపాడు మండల పరిధిలోని గ్రామాల్లో తాగునీట, పారిశుద్ధ్య పనులను పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పంచాయతీ నిధులను వినియోగించి గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి నెలా గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు క్రమం తప్పకుండా చెల్లించాలని, వారి జీవనాధారానికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఏనాడైనా ఒక్క పారిశ్రామికవేత్తతో మాట్లాడారా?



ఏనాడైనా సెక్రటేరియేట్‌కు వచ్చారా? పెట్టుబడులు, ఆదాయం, అప్పుల గురించి జగన్‌రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం. చంద్రబాబు కృషితో గాద్రెజ్ సంస్థ రాష్ట్రంలో రూ. 3000 కోట్ల పెట్టుబడి పెట్టబోతుందన్నారు. హెచ్‌సిఎల్ తన ఉద్యోగస్తులను 15 వేలకు పెంచుతోంది. వీటితో పాటు అనేక పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తితో ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే రాష్ట్ర ఆదాయం పెరుగుతోంది. సంపద సృష్టించడం ఒక కళ. అది వైసీపీ నేతలకు తెలియదు. అటువంటి ప్రయత్నం కూడా వైసీపీ నేతలు ఏనాడూ చేయలేదు. అప్పులు తెచ్చి మేనేజ్ చేయడం తప్ప. చివరకు మద్యం, ప్రభుత్వ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టారు.

### అబద్ధాలు చెప్పడంలోనే ఘనులు

జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన మొదటి ఐదు నెలల్లో చేసిన పని రూ. 250 పింఛన్ పెంచడం, ఆటో డ్రైవర్లకు రూ. 10 వేలు ఇవ్వడం అంతే. అధికారంలో ఉంటే ఒకలా అధికారం పోతే మరోలా వ్యవహరించడం వైసీపీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెప్పినట్లు రూ. 1000 పింఛన్ పెంచి అందించామని తెలియజేశారు.




## ఒంగోలులో ఎమ్మెల్యే డిజే విస్తృత పర్యటన

## మధ్యాహ్న భోజనం పక్కాగా అమలు చేయాలి

### కేజీబీవీ పాఠశాలను విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడులోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో శుక్రవారం దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సందర్శించారు. అక్కడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం రుచి, శుభ్రత, విద్యార్థినులకు అందుతున్న మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనంలో రాజీ పడకుండా నాణ్యత పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప



ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రి డాక్టర్ స్వామి పాఠశాలల్లో అందుతున్న వస్తువుల పట్ల, మధ్యాహ్న భోజనం గురుకుల పాఠశాలలో ఆహార ఏర్పాట్లపై మరింత శ్రద్ధ చూపుతున్నారని

మిగతా 3లో



### కార్తీకమాస పూజల్లో కంది రవిశంకర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని పాపా కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన కార్తీక మాస పూజల్లో రవిశంకర్ గ్రూప్స్ అధినేత, జనసేన నాయకులు కంది రవిశంకర్ పాల్గొన్నారు. దేవతామూర్తులకు విశేష పూజలు చేశారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాంబాబు, ముత్యాల కళ్యాణ్, వాసు, వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

## మత్స్యశాఖలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మత్స్యశాఖలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి మత్స్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పాలేరు, మూసి నదులు సముద్రంలో కలిసే ప్రదేశంలో పూడికతీత పనులపై, సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మించుటకు నిర్మాణ పనులు, కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులలో ప్రస్తుత స్థితిగతులపై



సమీక్షించారు. జిల్లాలోని ఆక్వా సాగు వివరాలు రైతులు విని యోగిస్తున్న నాణ్యమైన మేత, రసాయనాలలో నిషిద్ధ యాంటీ బయటిక్స్ రహిత సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యాంటీ బయటిక్ నిర్మూలించే

మిగతా 3లో

## పాండురంగ స్వామి పండుగ పూజ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు స్వామివారి చతుర్దశి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని 16 రోజుల పండుగ సందర్భంగా రుక్మిణీ సమేత పాండురంగ స్వామి వారికి విశేష పూజా కార్యక్రమాలు అదేవిధంగా దేవాలయం దగ్గర నుంచి యాత్రలకు బయలుదేరుతున్నటువంటి ఉమామహేశ్వర భక్త బృందం వారికి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి విశేష పంచామృత స్థల కార్యక్రమాలు అనంతరం విశేష అలంకరణ పూజా కార్యక్రమం అనంతరం భక్తులు స్వామి వారికి పొంగలి నైవేద్యం సమర్పించడం నిరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు

## గ్రామంలో సంచరిస్తున్న పందులు, గాడిదలను నియంత్రించాలి: పృథ్వీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పందులు వల్ల ఆస్తి నష్టం తో పాటు ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని జన సేన మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎం. పృథ్వి అన్నారు. శుక్రవారం చెరుకుపల్లి పంచాయతీ కార్యదర్శి విజయబాబుకు గ్రామంలో పందులు తిరగకుండా ఆపాలంటూ జన సైనికులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ పందులు, గాడిదలు పంట పొలాలను పాడుచేస్తూ రైతులకు నష్టపరుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో 8 వార్డు నెంబర్ కాంతయ్య, అన్నపరెడ్డి సాంబశివరావు, వై రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వనసమారాధనలతో ఐక్యమత్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ఉల్లాసం, సోదర భావం, సామాజిక ఐక్యమత్యం పెంపొందుతుందని ఏస్ ఏస్ సి న్యూస్ ఛానల్ అధినేత సుఖవాసీ సతీష్ బాబు అన్నారు. నగరం మండలం ఏలేటిపాలెం గార్డెన్స్ లో శుక్రవారం పాత రేపల్లె నియోజకవర్గం లోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె మండలాల ఏం ఏస్ ఓలు, న్యూస్ ఛానల్ సిబ్బందితో వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఉసిరి చెట్టుకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం వల్ల సిబ్బంది మధ్య ఐకమత్యం పెరుగుతుందన్నారు.

## జ్వాలా దీపోత్సవం చూద్దాం రారండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ సుందరవల్లి సమేత శ్రీ క్షీర భవనారాయణ స్వామివారి దేవస్థానం నందు కార్తీక ఐశ్వర్య జ్వాలాదీపోత్సవం శనివారం(01-12-24) సాయంత్రం నాలుగు గంటల నుండి మంగళ వాయిద్యాలు, వేద పారాయణం, శ్రీశ్రీశ్రీ శివ స్వామి వారి ఆశీస్సులు, జ్వాల తోరణ పూజ, కార్తీక ఐశ్వర్య జ్వాలా దిపోత్సవము, ఉమా మహేశ్వరుల పల్లకి సేవ, శాంతి మంత్రము, ప్రసాద వితరణ జరుగును. బాపట్ల జిల్లా ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ శుక్రవారం జరిగిన పత్రిక సమావేశంలో బి. బాబు నాగేంద్ర, వేల్లంపల్లి సత్యనారా యణ, సోమరౌతు నాగ భూషణం, బెల్లంకొండ సత్యనారాయణ తెలియజేశారు.

# రాయితీ రుణాలపై కరుణ చూపరా: శంకర్రావు కేసన



బాపట్ల, మేజర్‌న్యూస్: పేదరికం జయించి సొంత కాళ్లపై నిలబడాలన్న ఆకాంక్షతో లక్షల మంది బిసిలు ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తున్నారు ఇలాంటి వారికి కార్పొరేషన్ ఇచ్చే రాయితీ రుణాలు సువర్ణ అవకాశం.బీసీల అభ్యున్నతికి కేటాయించిన నిధులను అర్హులైన వారికి రాయితీ రుణాలను మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో శుక్రవారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాయితీ రుణాలపై అన్ని కుల సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలోని అన్ని కులాలకు రాయితీ రుణాలను ఇవ్వడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. 2875 మందికిపైగా రాయితీ రుణాలను మంజూరు చేయటానికి రూ.47.60 కోట్లు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. 52 రకాల యూనిట్లు ఏర్పాటుకు నివేదిక రూపొందించమన్నారు. 2025 జనవరి 15 లోపు రాయితీ రుణాలు పొందటానికి దరఖాస్తులను చేసుకోవాలని ఆయన కోరారు. ధరఖాస్తులు చేసుకుంటే త్వరితన నిధులు కేటాయిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, కార్యదర్శి మారం రవికుమార్, బాపట్ల జిల్లాలోని బీసీ సంఘాల కుల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రచారం



రేపల్లే, మేజర్‌న్యూస్: ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమదైన శైలిలో ప్రచారం నిర్వహించాలని శ్రీ ఏబీ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.సి రవిచంద్ర కుమార్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కలిగించేలా చిత్రలేఖను పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో కమిషనరేట్ అఫ్ కాలేజీయేట్ ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ డే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబరు1వ తేదీని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రజలకు ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం, ఎయిడ్స్ రోగులకు మద్దతు ఇవ్వడం, ఎయిడ్స్ ప్రతిరోధానికి ప్రపంచ సమాజాన్ని ఒకచోట చేర్చడం అని తెలిపారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా ప్రతి సంవత్సరం ఒక కొత్త స్లోగన్ ఎంపిక చేయబడుతుందని చెప్పారు. అనంతరం చిత్రాలేఖన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు కోటేశ్వ రరావు, బాల గురవయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాభివృద్ధి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాభివృద్ధి సాధ్యమని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి అన్నారు. బొమ్మనంపాడు గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు ఎక్కువగా వాడకం వలన ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు భూమి చౌడు బారుతున్నదని, భూమిలో సేంద్రియ కర్బనం పెరగాలంటే పచ్చిరొట్ట సాగు చేసి భూమి లో కలియ దున్నాలని, పశువుల ఎరువు పొలం లో చల్లు కోవాలని సూచించారు. కార్యక్రమం లో అద్దంకి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ మాట్లాడుతూ విత్తన శుద్ధి తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి పంటకు భీమా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆజాద్, మోటుపల్లి నాగేశ్వరరావు, కామేపల్లి హనుమంతరావు, నాయుడు శ్రీనివాస రావు తదతరులు పాల్గొన్నారు.

# నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద సూచిక



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరికొన్ని గంటలలో తుఫానుగా మారబోతున్నదని అధికారుల నుండివచ్చిన సమాచారం మేరకు నిజాంపట్నం హార్బ ర్లోని శుక్రవారం మూడవ నెంబర్ ప్రమాద సూచిక ఎగరవేశారని ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల మత్స్యకారులు సముద్రం లోనికి చేపల వేటకు వెళ్లరదని చెప్పిన సమాచారం మేరకు బోట్లన్నీ హార్బర్ లోని నిలిపివేసి ఉన్నట్లు ఆయన తెలిపారు. అయితే తుఫాన్ హెచ్చరికలు జారీ చేసే సమ యంలో నిజాంపట్నం హార్బర్ లో ఉన్న ఓడరేవులు శాఖ పరిపాలన కార్యాలయంలో సంబం ధిత అధికారులు కానీ సిబ్బంది గాని లేరు పై అధికారుల నుండి వచ్చిన సమాచారం ఎప్పటికప్పుడు మత్స్యకారులకు గ్రామ ప్రజలకు తెలియజే యాల్సి ఉంది. అలాంటి శాఖలో ఉన్న అధికారు లు, సిబ్బంది, ఇలాంటి సమయ ంలో కూడా లేకపోవడం గమనార్హం.

**రైతులలో ఆందోళన:-** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫానుగా మార నున్న సమాచారం మేరకు రైతులలో బయ ందోళనకు గురవుతున్నారు. గతంలో నాట్లు వేసే సమయ ంలో భారీ వర్షాలవల్ల వేసిన పంటలు నీట మునగరంతో వేసిన పంటలన్నీ నాశనం అయ్యి వేలకు వేలు నష్టపోయా మన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి: ఎంపీడీవో బి.సింగయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: సచివాలయాల్లో పని చేసే ఉద్యోగుల సమయపాలన పాటించాలని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు.మండలంలోని శింగరకొండపాలెం సచివాలయాన్ని ఆయన శుక్రవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ముఖహాజరు నమోదులో సిబ్బంది తీవ్రజాప్యం ప్రదర్శిస్తున్నట్లు గుర్తించి మందలించారు. ఎలాంటి అదనపు బాధ్యతలు లేనప్పటికీ కేవలం సమయానికి కార్యాలయం వద్ద అందుబాటులో ఉండమన్న ఆదేశాలు కూడా పాటించక పోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంద న్నారు. డిసెంబరు ప్రారంభం నుంచి హాజరు విషయంలో కొంతమేర కఠినంగా ఉండాల్సివస్తుందన్నారు. మండలంలోని 17 గ్రామీణ సచివాలయాల్లో 83 మంది సిబ్బంది సమయం మీరిన తరువాత హాజరు నమోదు చేసినట్లు వెల్లడిం చారు. డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం వస్తున్న నేపథ్యంలో ఒకరో జు ముందుగానే పింఛన్ సొమ్ము పంపిణీ చేయవలసి ఉంద న్నారు. శనివారం ఉదయం 5.30 గంటల నుంచి పంపిణీ ప్రారంభించాలని గత నెలలో పింఛన్ పొందలేక పోయిన వారికి పింఛన్ సొమ్ములు పంపిణీ చేయాల్సిందిగా సూచించారు.

## బాల్య వివాహాల నిర్మూలనా ర్యాలీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: పెసర్లంక గ్రామములో బాల్య వివాహాల గూర్చి సమావేశం ఏర్పాటు చేసి ఆడపిల్లకి 18సం? రాలు లోపు పెళ్లిళ్లు చేయకూడదని, అలా చేయటం చట్టరీత్య నేరమని సిడిపిఓ విజయలక్ష్మి, ఏసి డిపిఓ విజయరాణి అన్నారు. ఆ గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లోఅనంతవరం సెక్టార్ సూపర్ వైజర్ నాగరాజకుమారి పెసర్లంక ఎంపీటీ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు వరిగడ్డి వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో హరిహర గోశాలకు ఒక ట్రక్ వరిగడ్డి వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు నాగయ్య, మరియు రోటరీ మిత్రుల సౌజన్యముతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధ్యక్షులు వీరయ్య తెలిపారు. మనకు అన్ని విధాలా ఉపయోగపడే గోజాతిని మనం సంరక్షించుకోవాలని, అందుకే రోటరీ ద్వారా గోశాలకు గ్రాసం అందిస్తున్నామని, అలాగే అన్ని వర్గాల వారు గోశాలకు సహాయ సహకా రాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, గాడేపల్లి దివాకర దత్తు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు 42 మంది హాజరు, 21 మంది ఎంపిక



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల నందు జరిగిన జాబ్ మేళా కు 42 మంది హాజరు కాగా 21 మంది ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ సాయిల్ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళా లను మరియు శిక్షణా తరగతులను యువత అందరూ ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియో గంచేసుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన, ఐ. సి. ఐ. సి బ్యాంక్ , ఏ. యూ బ్యాంక్ ,అపోలో టయర్స్ ,ఇలాగిరి ప్రవేట్ లిమిటెడ్కం పెనీ ప్రతినిధులు హాజరవ డం జరిగింది. మొత్తం 42 మంది యువకులు హాజరు కాగా 21మంది వివిధ కంపెనీలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ తెలిపారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి బీగల శ్రీనివాస్, స్కిల్ హబ్ సమన్వయకర్తలు గోపీనాథ్, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలి

**ఆయూష్‌శాఖ ఆర్‌డిడి డాక్టర్ పద్మజాతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండే ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలని ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటి డైరెక్టర్ డా. పద్మజాతి అన్నారు. ప్రకృతి పరిరక్షణ అభ్యాయన్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఒంగోలులోని డిఆర్‌ఆర్‌ఎం స్కూల్‌లో మెడికల్ క్యాంప్, డ్రామా కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ముఖ్య అతిథిగా రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ వైద్యకారిణి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ భ్రమరాంబ, డాక్టర్ శకుంతలు విద్యార్థులకు అర్థమైయ్యే రీతిలో ఆయుర్వేద వైద్య సేవలను వివరించారు. ప్రజలు వారి స్మార్ట్ సెల్ఫోన్లను తీసుకొని దగ్గరలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలకు వచ్చి వారి శరీర ప్రకృతిని తెలుసుకొని వారి సర్టిఫికెట్ పొందవలసిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వచ్చేనెల 24వ తేదీ వరకు ప్రతి ఆయుర్వేద వైద్యశాల నందు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధాన అధ్యాపకులు డాక్టర్ వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యశాఖలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి** విధంగా తగు చర్యలు చేపట్టు టకు అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మత్స్యశాఖ మండల స్థాయి అధికారులతో పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులు చెడు వ్యసానాలుకు దూరంగా ఉండి, ఉన్నతంగా చదువుకోవాలని ఎస్సై బి.మహేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక విద్య నికేతన్ హైస్కూల్ ఆవరణలో సైబర్ నేరాలు మహిళలపై జరుగుతున్న దాడులు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొబైల్స్‌కు వచ్చే అనుమానిత ఫోన్ కాల్స్, లింక్స్, బ్యాంకు ఖాతా, ఓటీపీ వంటి వివరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా విద్యార్థినిలు అనుమానిత వ్యక్తుల వాహనాలు ఎక్కరాదని విద్యార్థులకు తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనా గంట లోపు పోలీస్ స్టేషన్ లేదా 1930 నెంబర్‌కు సమాచారం అందిస్తే తొందరగా సైబర్ క్రైమ్ నుండి బయటపడవచ్చునని అన్నారు. ప్రతి విద్యార్థి వారి కుటుంబసభ్యులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మహబూబ్‌బాషా, కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రంగా ఉన్నట్లుఅయితే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని జోనల్ మలేరియా డిప్యూటీ డైరెక్టర్ వీర్రాజు అన్నారు. దర్శి ఎస్‌సి కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంట, బయట నీరు నిల్వవుండకుండా చూడాలన్నారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని ఎ.ఎన్.యంలు, ఆశలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా యూనిట్ అధికారులు శ్రీనివాసరావు సుధాకర్, ఎ.ఎన్.యం శివ పార్వతి, ఆశలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డినగర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ముండ్లమూరు నుండి దర్శి వెళ్తున్న దర్శి మండలం ఎర్ర ఓబనపల్లి గ్రామానికి చెందిన మేకల వీరాంజనేయులు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ముండ్లమూరు 108 సిబ్బంది జిఎంటి వెంకట్రావు, పైలెట్ కోటయ్య ప్రధమ చికిత్స చేసి అతనిని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఆదాయం వైపు అడుగులు వేస్తోంది



**మొదటి పేజీ తరువాయి** డబ్బులు చెల్లించకుండా వెళ్లారు అది అప్పు కాదా? పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన నిధులు, నాన్ గ్యారెంటీ రుణాలు, వివిధ కార్పొరేషన్‌ల ద్వారా ఎపీఎస్‌ఎఫ్‌లో డిపాజిట్లు చేయించి డబ్బులు తీసుకుని వాడేశారు ఇవన్నీ అప్పులు కాదా?. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి కూడా రూ.450 కోట్లు తీసుకుని వాడేశారు. ఉన్నత విద్యామండలి, ఇంటర్ మీడియట్ బోర్డు, నన్నయ్య యూనివర్శిటీ, ఆంధ్ర యూనివర్శిటీ, జేఎన్టీయూ కాకినాడ అని దేన్ని వదలకుండా ఎపీఎస్‌ఎఫ్‌లో డిపాజిట్ చేయించి పిల్లలు కట్టిన ఫీజులను కూడా వాడేశారు. ఇవన్నీ అప్పులు కాదా జగన్ రెడ్డి? ఎప్పటికైనా ప్రభుత్వం ఈ డబ్బులు తిరిగి చెల్లించాలి కదా? చివరికి డ్వాక్రా మహిళలు దాచుకున్న డబ్బులను కూడా వాడుకున్నారే ఎవరికి చెబుతున్నారు మళ్లీ సిగ్గు లేకుండా? మద్యం బాండ్లు, ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సివిల్ సప్లై కార్పొరేషన్, జన్కో, ట్రాన్స్‌కో పీఎఫ్‌లు, నాబార్డ్‌లో లోన్లు దేన్ని వదలకుండా అప్పులు చేసి మళ్లీ అప్పులు చేయలేందంటూ మేము సుద్దపూసలమంటే జనాలు ఎలా నమ్ముతారు? మీకు సంపాదించడం తెలియదు.. నాలుగు నెలల్లోనే అప్పులను తగ్గించి రాష్ట్రంలో ఆదాయం పెంచేందుకు కేంద్ర సహకారంతో కూటమిని నేతలు సర్వశక్తులా ప్రయత్నించి ఆదాయాన్ని పెంచుతున్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మళ్లీ నేడు మీ అబద్దాలతో మంచి జరుగుతున్న రాష్ట్రంలో విషం చిమ్ముతున్నారని మంత్రి గొట్టిపాటి ధ్వజమెత్తారు.

## ఏపిలో భారత్ నెట్ పథకం నిర్వహణకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న

**మొదటి పేజీ తరువాయి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 1,339.31 కోట్లు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఈ పథకం కింద 24-10-2024 నాటికి దేశం మొత్తంలో 32,68,829 మంది లబ్ది పొందగా, ఆంధ్రప్రదేశ్‌లో 93,216 లబ్ది పొందారని, ప్రకాశం జిల్లాలో 4,816 మంది లబ్ది పొందారని తెలిపారు. ఏర్పాటు కాబడిన వాటిని బలోపేతం చేయుటకు మిగిలిన గ్రామాలలో ఏర్పాటు చేయుటకు ఉద్దేశించిన సవరించిన భారత్ నెట్ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. గ్రామీణ గృహాలకు బ్రాడ్ బాండ్ సదుపాయానికి నిధులు సమకూర్చేందుకు భారత్ నెట్ ఉద్యామి పథకం ప్రారంభించడం జరిగిందని, ప్రజల అవగాహన పెంపు, భారత్ నెట్ వినియోగంపై డిజిటల్ భారత్ నిధి, బి.ఎస్.న్.ఎల్ అన్ని చర్యలు తీసుకుంటున్నాయని కేంద్రమంత్రి తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం పక్కాగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి** వివరించారు. కూటమి ప్రభు త్వం విద్యకు ప్రాధాన్యతనిస్తూ పేద బడుగు బలహీన వర్గాల లో నైపుణ్యతను గుర్తించి తద్వారా గురుకుల పాఠశాలల ద్వారా తోడ్పాటు అందిస్తున్నారని చెప్పారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వరలో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు కలెక్టర్, మంత్రితో చర్చించడం జరిగిందని, ప్రతిపాదనలు కూడా పంపామని తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలో అవసరమైన కంప్యూటర్లను ఏర్పాటు చేసేందుకు కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ లక్ష్మితో పాటు ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ పి.వి.నాగలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





## కుడారి నారాయణను పరామర్శించిన దద్దాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కిష్టంపల్లి పంచాయతీ తక్కెళ్లపాడు మాలపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త కుడారి నారాయణ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం వలన తీవ్రగాయాలై బాధపడుతున్న నారాయణను కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ నాయకులు కస్తాల బాలాజీ, సర్పంచ్ ఉడుముల వెంకటరెడ్డి, కే.వెంకటయ్య, రుద్రపాటి రాజు, ఉడుముల లక్ష్మీ నారాయణ రెడ్డి, తెలుకుంట లక్ష్మీ నారాయణ, గంపకోట్టు సుబ్బారావు, నాగార్జునరెడ్డి, మోహన్ రెడ్డి సర్పంచ్ సైకం ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ పనుల జరిగేటప్పుడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తప్పనిసరి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో పల్లె పండుగ పనులు జరిగేటప్పుడు పని ప్రదేశాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండాలని పంచాయతీరాజ్ ఏఈ శేషగిరిరావు పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మండలంలో 15 సచివాలయాలు ఉన్నాయని ప్రస్తుతం పని జరిగే ప్రదేశాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా ఉండాలని లేని పక్షాన తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సచివాలయంలో అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని మరల పునరావతం అయితే జిల్లా పంచాయతీరాజ్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## కార్యకర్తలు కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు సహకరించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తలు పిల్లలు సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నారని కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు సహకరించాలని కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ పేర్కొన్నారు. శుక్రవారం సెక్టార్ పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ కేంద్రాల పిల్లల సంఖ్య తగ్గిపోతే కార్యకర్తలు పోస్టులు పోతాయని అలా జరగకుండా మీ పరిధిలో పిల్లలు ఎక్కడ ఉన్నారో గుర్తించి వారి తండ్రులను తమ పిల్లను అంగన్వాడి కేంద్రం పంపించాలంటూ నమ్మకాన్ని తెచ్చుకునే విధంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. విధి నిర్వహణలో తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలన్నారు. బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారం రికార్డులు సక్రమంగా నమోదు చేసుకోవాలన్నారు. కేంద్రాల్లో ఆయాలు, కార్యకర్తలు కలిసి విధులు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.

## గృహప్రవేశ వేడుకలో ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు ముత్యాల సుబ్బారెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. బెంగళూరులోని వైట్ ఫీల్డ్ నందు సీఎస్ పురం మండల టిడిపి నాయకులు ముత్యాల సుబ్బారెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో శుక్రవారం ఆకుపాటి వెంకటేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌ను ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ కలిశారు. బెంగుళూరులోని ఎమ్మెల్యే గురజాల నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వ కంగా కలిసి పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించా రు. కార్యక్రమంలో ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

## శింగరకొండలో అంగరంగ వైభవంగా కార్తీక దీపోత్సవం





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రారంభించిన లక్కవరం స్వామీజి, సహాయ కమిషనర్ తిమ్మానాయుడు. శింగరకొండ ప్రసన్నాం జనేయ స్వామి దేవస్థానం ఆవరణలో కార్తీక దీపోత్సవం శుక్రవారం రాత్రి అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్కవరం స్వామీజి ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్కవరం స్వామీజి మాట్లాడుతూ తిరుమల మాదిరిగా శింగర కొండ కూడా దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. తిరుమ లలో మాదిరిగా ఇక్కడ కూడా పుష్కరిణి అభివృద్ధి చేయాలన్నారు. కార్తీకమాసంలో దీపోత్సవం చేసినవారి సకల పాపాలు హరింపబడతాయని పురాణాల్లో లిఖించబడి ఉందని వేదపండితులు వంగల హరిశంకర రావధాని తెలిపారు. అనంతరం భక్తుల విశ్రాంతిశాల వద్ద ఏర్పాటు చేసిన దీపోత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ముందుగా విఘ్నేశ్వర పూజ, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజ, పంచహారతి నిర్వహించారు.అనంతరం దీపోత్సవం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం

### ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని ప్రతి ఇంటికీ తాగు నీరందిస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా ఇంటింటికి తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కోరడం కూడా జరిగిందని అన్నారు. అలాగే గిద్దలూరు పట్టణానికి తాగు నీరు అందించడానికి దగ్గరలో ఉన్న రామన్న కతువా నుండి నీరు తెచ్చేందు కు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో కూడా నీటి ఎద్దడిని నివారించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గిద్దలూరుకి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే గిద్దలూరు నగర పంచాయతీని ఆదర్శమైన నగర పంచా యతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికి కౌన్సిలర్లు, నగర పంచాయతీ అధికారులు కూడా కృషి చేయాలని తెలిపారు. త్వరలో ప్రజా సమస్యల పరిష్కారానికి తాను కూడా ప్రతి వార్డులో అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటన చేస్తానని, పట్టణంలో ట్రాఫిక్, పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని, అధికారులు కూడా అన్ని వార్డులలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారించాలని, నగర పంచాయతీ అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకట దాస్, నగర పంచాయతీ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న గిద్దలూరు నియోజక వర్గంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించి తానున్నానని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి భరోసా కల్పించారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న 19 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు రూ.17,04,843లు మంజూరు చేయించి గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని పేదలకు మేలు చేయటమే తమ లక్ష్యమన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఆరోగ్య సమస్య వచ్చిందని తెలుపగానే వెంటనే స్పందించి తమకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తదితరులు పాల్గొన్నారు.

# మహిళామ్మ తల్లులచే సుమంగళి పూజా



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం ఇసుకపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శుక్రవారం స్వాతీ నక్షత్రం, కార్తీక మాస మాస శివరాత్రి సందర్భంగా ప్రాతఃకాలమున స్వామివారి కి రుద్రాభిషేకము తదనంతరము అమ్మ వారికి శ్రీ సూక్త విధాన కుంకుమార్చన తదనంతరము మహిళా మ తల్లులచే సుమంగళి పూజా కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ గ్రామ పెద్దలు పాలకేంద్రం అధ్యక్షులు ముత్తవరపు స్వతంత్ర తేజ్ కుమార్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 210 మంది మహిళామ తల్లులు సుమంగళి పూజ చేశారు. తదనంతరము భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదములు సుమంగళి పూజా కార్యక్రమములో పాల్గొనిన భక్తులందరికీ అమ్మవారి దివ్య లడ్డు ప్రసాదము క్షీరాణము రక్షాబంధనములు అందచేశారు. ఈ పూజా కార్యక్రమములు సదరు దేవాలయము కార్యనిర్వాహణాధికారి అయిన దీవి వెంకట అప్పలాచార్యులు పర్యవేక్షణలో అనువంశిక అర్చక స్వామి పవన్ కుమార్ శర్మ , పండిత పని కుమార్ శర్మ, వాసు శర్మ, రామకృష్ణ ప్రసాద్ శర్మ, మారుతీ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్త మహాశయులు ఆనందోత్సాహములు తో పారవశ్యులైనారు. అమ్మవారి అయ్యవారి అలంకారమునకు భక్తులు మంత్రముగ్ధులైనారు

# నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ఎన్డీయే లక్ష్యం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలికవసతుల కల్పనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పి.ఆర్ కాలనీలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు బాల్యం నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న కలలను నిజం చేయాలని, ఒక క్రమశిక్షణతో కూడిన జీవన విధానం జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేధించేందుకు ఉపయోగపడతాయని ప్రతి ఉపాధ్యాయుడు వసతి గృహంలో ఉన్న ప్రతి విద్యార్థిని తమ పిల్లలుగా భావించి, వారికీ నాణ్యమైన ఆహారం, విద్యను అందించి వారిని తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాఖ అధికారి నాయక్, గిద్దలూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి రూ.1,81,111లు విరాళం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణానికి బాలుపల్లి గ్రామానికి చెంది పూణేలో స్థిరపడిన బత్తుల రామానుజయ్య, రమణమ్మ దంపతుల కుమారుడు బత్తుల సత్యం యాదవ్ రూ.1,81,111లు విరాళం బ్యాంకు ద్వారా దేవస్థానం ఖాతాలో జమ చేసినట్లు బోయమడుగుల సర్పంచ్ బొట్ల చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి ఆశీస్సులతో మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన తోట చిన్నా



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన పట్టణ టిడిపి అధ్యక్షుడు తోట వెంకటరావు (చిన్నా) కలిశారు. శుక్రవారం బెంగుళూరు నగరంలోని మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి ముత్యాల వెంకట సుబ్బారెడ్డి గృహప్రవేశం సందర్భంగా జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డితో తోట చిన్న కలిసి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన గూడూరి వినోద్‌కుమార్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ తమీం అన్సరియాను జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెలిగండ్ల మండల కొటాలపల్లి వాస్తవ్యులు గూడూరి వినోద్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు ఆయన పుష్పగుచుము అందజేశారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ని కోరారు. ఆమె అందుకు సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.

## ఓడిఎఫ్‌పై ప్రజాభిప్రాయ సేకరణకు పిలుపు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం లో ఇప్పటివరకు నాలుగు సార్లు ఓడిఎఫ్ గా బాపట్ల గుర్తింపు పొందిందని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఓడిఎఫ్ ప్లస్ గా గుర్తింపు పొందడానికి బాపట్ల పట్టణాన్ని ఎంపిక చేయబోతున్నామని పట్టణ ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్న 30వ తేదీ సాయంత్రం లోపు బాపట్ల పురపాలక సంఘం కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# రేపు సుబ్బరామన్న 29వ వర్ధంతి

**పివీఆర్ బాలుర స్కూలు మైదానంలో వర్ధంతి సభ, అన్నదానం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిసెంబర్ 1వ తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 29వ వర్ధంతి వేడుకలు ఒంగోలులో ఘనంగా నిర్వ హించనున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన తెలియ జేశారు. ఆదివారం రోజున ఒంగోలులో ఘనంగా నిర్వహించుటకు మాగుంట కుటుంబీకులు, మాగుంట అభిమానులు పలు కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఉదయం 8.00 గంటలకు రామనగర్ 2వ లైనులో మాగుంట కార్యాలయం లో సుబ్బరామన్నగారి చిత్రపటానికి పుష్ప మాలంకరణ. 8.30కి భాగ్యనగర్ 4వ లైనులో శ్రీ ఆత్మకూరి బ్రహ్మయ్యగారు ఏర్పాటు చేయు సుబ్బరామన్న చిత్ర పటానికి పుష్పమాలంకరణ. ఉ 8.40అభిలాష్ సెంటరులో నున్న సుబ్బ రామన్న విగ్రహానికి పుష్పమాలంకరణ.

08.50 రైల్వే స్టేషన్ రోడ్డులో పాత స్టేట్ బాంక్ వద్ద నున్న సుబ్బరామన్నగారి విగ్రహానికి పుష్పమాలంకరణ. 9.00 జయరాం దియేటర్ సెంటరులో పసుపులేటి శ్రీనివాసరావు ఏర్పాటు చేయు సుబ్బరామన్న చిత్ర పటానికి పుష్ప మాలంకరణ. 9.15 గాంధీ రోడ్డులో శ్రీ తాతా ప్రసాదు యూత్‌ఫోర్స్ ఏర్పాటు చేయు సుబ్బ రామన్నగారి చిత్రపటానికి పుష్పమాలంకరణ. 9.50అద్దంకి బస్టాండు సెంటరు వద్ద గల సుబ్బరామన్న విగ్రహానికి పుష్పమాలంకరణ.



**పివీఆర్ హైస్కూల్లో వర్ధంతి సభ**

ఒంగోలులోని పివీఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. ఉ 9.30 నుండి 10.15 వరకు శ్రీ చావా నాగేశ్వరరావు బృందంచే భజన. ఉదయం 10.20 నుండి 10.35 వరకు మహమ్మద్ ఇస్మాయిల్, అబ్దుల్ రహిమాన్, సర్దార్‌లచే ఖురాన్ పఠనం. ఉదయం 10.40 నుండి 11.00 వరకు సామ్రాట్ బృందంచే బైబుల్ పఠనం. ఉ 11.05 నుండి 12.10వరకు చల్లా నాగేశ్వరమ్మ బృందంచే అన్నమయ్య ఆధ్యాత్మిక గీతాల ఆలా పన. మధ్యాహ్నం 12.15 నుండి 01.45 వరకు ప్రకాశం జిల్లా రచయితల సంఘ అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసరావు ఏర్పాటు చేయు కవిసమ్మేళన కార్యక్రమం.

01.47సా నుండి 01.50 వరకు పోలీసు బ్యాండు సుబ్బ రామన్నకి ఘన నివాళులు. మధ్యాహ్నం 1.55 నుండి 2.15 వరకు మాగుంట కాలేజీలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్లు బహూకరణ. ముందు గా ఉదయం 10 గంటల నుండి అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమాలలో మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు, అనధికార ప్రముఖులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట కుటుంబీకులు, ప్రజలందరు ఈ కార్యక్రమాలలో పాల్గొని మాగుంట సుబ్బ రామరెడ్డికి ఘన నివాళులు అర్పించాల్సిందిగా మాగుంట కార్యాలయం ప్రతికా ప్రకటన ద్వారా తెలియజేశారు.



## రెండో రోజు మెప్మాబజార్‌కు విశేష స్పందన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి బస్టాండ్ షెల్టర్ వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను కమిషనర్ రామకృష్ణయ్య సందర్శించారు. రెండో రోజు శు క్రవారం మెప్మా బజారుకు విశేష స్పందన లభించింది. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు వారి జీవన ప్రమాణాలు పెంపొందించుట కొరకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందించి, వ్యాపారరంగంలో రాణించేందుకు చర్యలు తీసుకుం దన్నారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా వినియో గించుకుని వారు స్వశక్తితో ముందుకు సాగాలన్నారు. ఈ మెప్మా బజార్‌లో ముఖ్యంగా 1.వస్త్ర, 2. కథ, 3. ఆభరణ, మరియు 4. అహా వంటి కేటగిరీ ఉత్పత్తులు లభిస్తాయన్నారు. అనంతరం మహిళల ఉత్పత్తులు పరిశీలించి కొనుగోలు చేసారు, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య మెప్మా బజార్ ను సందర్శించి వారి ఉత్పత్తుల అమ్మకాల గురించి మహిళలు స్వశక్తితో ముందుకు ఎదిగేందుకు మున్సిపల్ పరిధిలో వారికి పర్మినెంట్ గా వ్యాపార కూడలి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ బి.వి ఫణి కుమారి, సి ఒ పి.రాజేశ్వరి, డిఇబ ఆలూరి చిరంజీవి, టీఎల్ఎఫ్ఆర్‌పి అఖిల, పట్టణంలోని ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

**- మాజీ కేంద్రమంత్రి జెడి శీలం -**



మద్దిపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం మద్దిపాడు మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నట్టే సుబ్బారావు నివాస మందు జరిగింది. సమావేశానికి మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, పీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం పాల్ విజయ్ కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజ్ పాల్గొన్నారు. నియోజకవర్గ నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో రానున్న రోజుల్లో పార్టీ సంస్థాగత నిర్మాణానికి జెడి శీలం దిశా నిర్దేశం చేశారు. ఒక నెల వ్యవధిలో మండల పార్టీ కమిటీలు వేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, రైతు విభాగం, కర్షక కాంగ్రెస్ ఇలా అనుబంధ విభాగాలు చాలా ఉన్నాయని అన్నారు. ఆసక్తి కల్గి పనిచేయటానికి ముందుకు వచ్చే వారికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణయ్య, నియోజకవర్గ సీనియర్ నాయకులు తుమ్మల సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పులిపాటి రాఘవులు, మద్దిపాడు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నట్టే సుబ్బారావు, చీమకుర్తి మండల మాజీ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, నాగులొప్పులపాడు మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు దేవరకొండ నాగేశ్వరావు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు నల్లూరు రమేష్, మద్దిపాడు మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రంజిత్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేషాద్రి, చీమకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేశా, అంజయ్య, నాగులొప్పులపాడు మండల సీనియర్ నాయకులు గూడూరు ఆదినారాయణ, తెలగ తోటి అజయ్, మద్దిపాడు మండల నాయకులు పోకూరు రామకృష్ణ, యలమంద తదితరులు పాల్గొన్నారు.

## కనులవిందుగా శివలింగ రూప దీపార్చన



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీలు రోడ్ లో వేంచేసి ఉన్న రుక్మిణి సమేత పాండురంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణము నందు కార్తీకమాస మాస శివ రాత్రిని పురస్కరించు కొని శివలింగ రూప దీపార్చన కార్యక్రమం కన్నుల విందుగా భక్తులచే విశాలాక్షి కుటుంబ సభ్యులు, ఉమామహేశ్వర భక్త బృందం వారిచే దీపార్చన నిర్వహించారు. అనంతరం నీరాజనం మంత్ర పుష్పాలు తీర్థప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించామని ఆలయ అర్చకులు రొంపిచర్ల కేశవాచార్యులు తెలియజేశారు.

# ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవలందించండి

**మండల అధికారుల నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కందుల**





పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజలకు జవాబుదారీగా ఉంటూ మంచి సేవలను అందించాలని, అప్పుడే మంచి పేరు వస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి మండలంలోని అన్ని శాఖల అధికారులతో నిర్వ హించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లా డారు. పనులు కోసం వచ్చే ప్రజలను కార్యాల యాల చుట్టూ తిప్పుకోవద్దని వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని సూచిం చారు. తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుం దన్నారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి వరులు పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ బాబు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రాన్ని తిరిగి బాగు చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లు రాష్ట్రానికి పెట్టుబడుల వరద వస్తేనే రాష్ట్రం తిరిగి గాడిలో పడుతుందని ఇప్పటికే ఈ ఐదు నెలల పాలనలో ఎన్డీఏ ప్రభుత్వం 150కి పైగా హామీలు నెరవేర్చామని, ప్రజల రుణం తీర్చుకోవడానికి రాబోయే ఐదేళ్లు మరింత శ్రమిస్తామని అన్నారు.

ఇక పొదిలిలోని చిన్న చెరువు కబ్జాదారులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబో మని, పొదిలికి సాగర్ నీటి అందించడానికి త్వరలో టెండర్లు ఆహ్వానిస్తామని తద్వారా పొదిలి పట్టణానికి త్రాగునీరు అందిస్తామని చెప్పారు. త్వరలో బేస్తవారిపేట నుండి ఒంగోలు పట్టణానికి నేషనల్ హైవే నిర్మిస్తామని పొదిలి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మించి ట్రాఫిక్ కష్టాలు తీరుస్తామని ప్రజలందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరిగుంట్ల అనిల్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుడిపూడి భాస్కర్ పట్టణ కన్వీనర్ ముల్లాకుదుస్ మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి టిడిపి ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను టిడిపి నాయకులు పాల్గొన్నారు

## సౌర విద్యుత్‌తో అధిక మేలు

**బకాయిలు వసూళ్లపై దృష్టి సారించాలి**

**ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు**



దర్శి, మేజర్‌న్యూస్: సౌర విద్యుత్‌తో అధిక మేలు అని, సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని ఎపి ఎస్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు అన్నారు. దర్శి, ముండ్లమూరు సబ్ స్టేషన్‌లను అయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు 650 కోట్లు బకాయిలు ఉన్నాయని, గృహ వినియోగంనకు సంబంధించి 250 కోట్లు జిల్లా వ్యాపాతం బకాయిలు ఉన్నట్లు తెలిపారు. త్వరిత గతిన బకాయిలు వసూలు చేయాలని కోరారు. కిలో వాట్ సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోడెందుకు 60 వేలు ఖర్చు అవుతుందని 30 వేలు ప్రభుత్వం సబ్సిడీ అందచేస్తుందని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 46 ఎఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. జిల్లాలో 18 సబ్ స్టేషన్‌లు మంజూరు అయ్యాయని అందులో 17పూర్తి కాగా ఒకటి నిర్మాణంలో ఉందన్నారు. జిల్లాలోని 3349 మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్‌లు అందచేయాలని మార్చి నాటికీ అందచేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 120 వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరికి గురి అయ్యాయని అందులో 40 ట్రాన్స్ ఫార్మర్‌లు అందచేసినట్లు తెలిపారు. జిల్లాలో 267 మంది సౌర విద్యుత్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నట్లు ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.శ్రీనివాసరావు, ఎడిఈలు పిచ్చయ్య, ఆర్.మోహన్ రావు, కన్స్ట్రక్షన్ ఎడి ఈ.సత్య నారాయణ, మురళీ, ఎఈ అంకబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం




పంగులూరు, మేజర్‌న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలు చేయకూడదని, ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వినియోగించు కోవాలని పంగులూరు ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. శుక్రవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా పంగులూరు గ్రామ పంచాయతీ నందు ఎంపీడీవో స్వరూప రాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మరుగుదొడ్ల వినియోగించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ఏఈ శివయ్య, ఈ ఓ ఆర్ డి.సుమంత్, రమేష్ పంచాయతీ కార్యదర్శి రాంబాబు ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

## 'హిందూ సమ్మేళనం'ను విజయవంతం చేయండి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ హిందూ సమ్మేళన కార్యక్రమ కన్వీనర్ అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డిసెంబర్ నెల ఒకటవ తేదీన గిద్దలూరు పట్టణంలో విట్టా సుబ్బా రావు కళ్యాణ మండపంలో జరగనున్న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం విజయవంతం అవడంలో ప్రతి హిందూ తప్పని సరిగా క్రియా శీలంకంగా పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ, ప్రముఖ పాత్రికేయులు సూరే కృష్ణా రావు, హిందూ నాయకులు బాల ఈశ్వరయ్య, రాచ బాలుడు, విహెచ్‌పీ పట్టణ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, చంద్ర మోహన్, మారుతి ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, బండారి జయ ప్రసాద్, వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా గిద్దలూరు యువకుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు వాసి షేక్ ఖాజా రెహిమాన్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన రెహిమాన్ మేనమామ అయిన 12వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అల్తాఫ్ సహకారంతో ప్రయోజకుడుగా మారాడు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి విద్యను రెహిమాన్ అభ్యసించాడు. ఇటీవల పరీక్షలు రాసిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యాడు. పలువురు రెహిమాన్‌ని అభినందిస్తుండగా తన అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మేనమామతో పాటు కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని అన్నారు.

## యాదవ కార్తీక వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా డిసెంబర్ 1వ తేదీ కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ నందు యాదవ కార్తీక వన భోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యాదవ కులస్తులందరూ పాల్గొని ఐక్యతను చాటాలని ఆయన తెలిపారు. ఉదయం సముద్ర స్థానం, పూజా కార్యక్రమం అనంతరం సభా కార్యక్రమంలో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ పెద్దలు పాల్గొంటారని శ్రీనివాసులు తెలిపారు.

## సచివాలయంలో ఎంపిడిఓ తనిఖీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల సచివాలయాన్ని శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి వచ్చిన ప్రజలకు మర్యాదపూర్వకంగా సమాధానం ఇస్తూ వారు ఇచ్చిన అర్జీలను అప్లోడ్ చేసి పరిష్కరించాలని ఆమె అన్నారు. ప్రజలను ఇబ్బంది పడకుండా చేయాలని ఆమె తెలిపారు. తనిఖీ చేసినప్పుడు గోకులం పంచాయతీ కార్యదర్శి శేఖర్, వెలిగండ్ల కార్యదర్శి సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడే వారే లేరా

కంభం, మేజర్‌న్యూస్: ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని అధికారులు సంరక్షించాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కంభంలో శుక్రవారం జరిగిన పత్రిక సమావేశం ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. బేస్తవారిపేట మండలం చింతలపాలెం గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 250/1లో 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమణదారుడు రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలిపారు. 2020వ సంవత్సరంలో కొంతమంది వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు షాలెం రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ భూమి ప్రజలకు ఉపయోగపడాలన్న తలంపుతో బేస్తవారిపేట ఎమ్మార్వోని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. 250/1 సర్వే నంబర్‌లో 14 ఎకరాలు భూమి ఉండగా అందులో 24 సెంట్లు ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్టర్ చేయించుకున్నారన్నారు. నిబంధనలు పాటించకుండా సబ్ రిజిస్టర్ ఎలా రిజిస్టర్ చేశారని



ఎమ్మార్పీఎస్ నాయకులు అధికారులను ప్రశ్నించారు. ఇక రెవెన్యూ అధికారులు ఆక్రమణలను అడ్డుకోవడంలో విఫలం చెందారని అసహనం వ్యక్తం చేశారు. అలానే ఆక్రమణలకు పాల్పడిన భూమిలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని చెప్పిన పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమ రిజిస్టర్ చేసిన అప్పటి సబ్ రిజిస్టర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు షాలెం రాజు అధికారులను డిమాండ్ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో పాటు ఎమ్మార్వో కూడా ఆక్రమణదారులకు వంత పాడారని వారందరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు ప్రజలు విద్యార్థులు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ గద్దెఏడుకొండలు అన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను పరీక్షించి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్థులు ర్యాలీ ప్రదర్శన నిర్వహించి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత తదితర అంశాలపై ప్రజలకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతిఒక్కరు శక్తివంతమైన పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని




ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని అంటువ్యాధుల బారిన పడకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులు శుభ్రత పరిశుభ్రతపై భాద్యతగా ఉండి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు, మన్నేపల్లి చిన్ని, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

అద్దంకి, మేజర్‌న్యూస్: సన్న, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండలంలోని సింగరకొండ పాలెం లో జరుగుతున్న సర్వేను ఆయన సోమవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే ను సచివాలయ ఉద్యోగుల ద్వారా చేపట్టడం జరిగింద న్నారు. ఈ సర్వే ద్వారా సదరు పరిశ్రమల ప్రస్తుత స్థితిగతుల ను తెలుసుకోవడం ద్వారా, పరిశ్రమల అభివృద్ధికి అవస˜రమైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఉపయోగిం చుకో వడం కోసం, మరియు వీరికి అవసరమైన శిక్షణ ఇతర సదుపా



యాల కల్పన కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సచివాలయ సిబ్బందిచే జరిపే ఈ సర్వేకు మండలం లోని పరిశ్రమల యజమానులు అందరూ సహకరించి, అవసరమైన సమాచారాన్ని అందించవలసినదిగా సూచించారు. ఎంపీడీవో తో పాటు పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మను అరెస్టు చేయాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కులాల మధ్య,మతాల మధ్య,ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా,జగన్ డైరక్షన్ లో అసత్య కథనాలతో సినిమాలు తీసిన సైకో రాంగోపాల్ వర్మ ను,నిర్మాత దాసరి కిరణ్ కుమార్ ను వెంటనే అరెస్ట్ చేయాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు వ్రాసిన లేఖలో సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ గతంలో వంగవీటి,వ్యూహం సినిమా లే నిదర్శనమన్నారు. జగన్ పార్టీ



కోసమే కులాలు మధ్య చిచ్చు, చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లను అవమానం చేశారని, దుష్ట శక్తులపై ఉక్కుపాదంతో అణ చివేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.రాష్ట్రం మీద కుట్రలకు కర్త,కర్మ,క్రియ జగనే అన్న విషయం వాస్తవమేనని,అందుకు ఉదాహరణ నిర్మాత దాసరి కిరణ్ కుమార్ ను తిరుమల-తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా అతనిని,జగన్ నియామకం చేయడమేనని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# మాలకొండయ్యను పరామర్శించిన మాల సంఘ నేతలు

పెదచెర్లోపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలోని మాలపల్లికిచెందిన అడ్రా మాల కొండయ్య గత కొన్ని సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని కనిగిరి నియోజకవర్గం మాల సంఘాల నాయకులు శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటు ంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఆపరేషన్ చేయించేం దుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రముఖ అంబేద్కర్ వాది జొన్నలగడ్డ గోవిందయ్య కనిగిరి మాలల ఐక్యవేదిక కార్యదర్శి కలవకూరి శాంతరాజు అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్



ప్రముఖ లాయర్ యరజాల బాల నారాయణ, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల, సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు, అంబేద్కర్ రిస్ట్ బడుగు జనార్ధన్, బడుగు మాలకొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మిరప పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామం కామేపల్లి గ్రామంలో రాష్ట్రీయ కృషి విజ్ఞాన కేంద్రం రాఫ్తార్ పథకం కింద జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం రైతులతో కలిసి క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని ఖుషి విజ్ఞాన కేంద్రం కందుకూర్ శాస్త్రవేత్త వెంకటేష్ జిల్లా వనరుల కేంద్రం నుంచి సమన్వయకర్త రామ్మోహన్రావు రైతులను కలిసి మినుము, మిరప పొలాలను పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలను శాస్త్రవేత్త వెంకటేష్ వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు వేగమాంబ మీరావలి, రైతులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం క్రాస్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఎస్సై కె.మాధవరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ప్రమాదం జరిగినప్పుడు తల, చెవులు, పెదాలు, కళ్ళు, ముక్కు, పళ్ళు, మెదడు, నాలుక ఒంటి అవయవయాలను రక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం ఈ-చలానా నిర్వహించి వాహనదారులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సంస్థ వ్యాసరచన పోటీలు




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, అభినందనీయమని తెలియజేశారు. వ్యాసరచన పోటీ నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి ఎయిడ్స్ దినోత్సవం రోజు బహుమతులు అందజే యడం, అలాగే సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీని కూడా నిర్వహించ తలపెట్టి ఉన్నామని తెలియజేశారు. కార్యక్రమ ంలో పాఠశాల ఉపాధ్యాయులు విశ్వరూ పం, విజయ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాహన చోదకులుకు అవగాహన

బల్లికురవ మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు నివారణకు వాహన చోదకులు సహకరించాలని ఎస్ఐ జి వి చౌదరి అన్నారు. గురువారం స్తానిక పోలీస్ స్టేషన్ లో లారీ యజమానులు, వాహన చోదకులుతో ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లా డుతూ వాహనాలను నడపడం, మొబైల్లో మాట్లాడటం, అనుభవం లేని,చిన్న పిల్లలు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమా దాలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు. అలాగే లారీ యజమానులుకూ పలు సూచ నలు చేశారు.రహదారిలో ప్రమాదాలు నివారణకు, ప్రమాదాలకు కారణమైన వాహనాల్ని గుర్తించడానికి ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ప్రమాదాల నివారణకు వాహన చోదకులు సహకరించాల కోరారు.

## ఘనంగా కార్తీకమాస శివరాత్రి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా కార్తీకమాస మాస శివరాత్రి వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబుశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమ పూజలు ప్రత్యేక పూజలను శివ పార్వతీలకు నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన వినాయ కుడి పూజలో పలువురు దంపతులు కూర్చున్నారు. దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు బుజ్జి బాబుశర్మ, ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి దాతలు ఈ వేడుకలను పర్యవేక్షించారు. మాస శివరాత్రిలో భాగంగా వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈనెల 30వ తేదీతో కార్తీక మాసం ముగియనున్నది.

## సూరెపల్లిలోని ఓ ఇంట్లో చోరీ



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన గాలేటి వెంకట్రావు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడ్డ దొంగలు బీరువాని పగలగొట్టి అందులో ఉన్న నాలుగున్నర తులం బంగారం, 35వేల నగదును దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంటి యజమాని నిన్న రాత్రి మొహిద్దీన్‌పురం గ్రామంకు వెళ్లి తిరిగి ఉదయం ఇంటికి వచ్చిన సమయంలో దొంగలు పడ్డారని గ్రహించి పోలీసులకు సమాచారం అందించినట్లుగా తెలియజేశారు.

# డిసెంబర్ 10 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పిఎంఏవై 2016-2017, పిఎంఏవై 1.0 అనే పథకంలో మంజూరైన 16 గృహాలను జిల్లా కలెక్టర్ టార్గెట్ ఇవ్వడం జరిగిందని వీటిని డిసెంబర్ 10 నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎంవి రమణ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎన్ఆర్‌జిఎస్ వెలుగు అధికారాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయుటకు ఈ శాఖలు తప్పనిసరిగా సహకరించాలన్నారు. ప్రధానంగా ఈ 16 గృహాల నిర్మాణ పనుల విషయాల్లో లబ్ధిదారులకు నగదు చాలకపోతే స్వయం సహాయక గ్రూపుల సభ్యుల ద్వారా 35 వేల రూపాయల వరకు అదనంగా గ్రూపుల ద్వారా ఇవ్వాలని ఎంపీడీవో తెలిపారు. మళ్ళీ తీసుకొని రుణం వాయిదాల ప్రకారం చెల్లించాలని ఈ సందర్భంగా సూచించారు. కానీ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయుటకు శాఖలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు ఏపిఎం జయరాజ్, ఎనర్జీఎస్ ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే గ్లౌజుల పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ పరిశుభ్రతకు అహర్నిశలు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా తన కొడుకు మద్దాలి పవన్ కుమార్ జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు అందిస్తున్నామని దాత శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మద్దాళి మాధవరావు తెలిపారు. చీమకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఆయన తనయుడు మద్దాళి పవనకుమార్ జ్ఞాపకార్థం 150మంది పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, డాక్టర్ మద్దాలి మాధవరావు, చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి, పూర్ణచంద్రరావు చేతుల మీదగా గ్లౌజులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా దాత డాక్టర్ మద్దాళి మాధవ రావు మాట్లాడుతూ చీమకుర్తి పట్టణం పరిశుభ్రంగా ఉందంటే కారణం పారిశుధ్య కార్మికుల నిరంతర కృషి అన్నారు. మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి.రమణారెడ్డి, శానిటరీ సెక్రటరీలు మేస్త్రీలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాల పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఒంగోలు లెజెండరీ సిటిజన్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్తపేట మండలం మొటుమర గ్రామం వద్ద ఉన్న కస్తూరిబాయ్ పాఠశాల స్కూల్లో జరుగుమల్లి మండలం కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల 40మంది విద్యార్థులకు 24వేల విలువ కలిగిన పదవ తరగతి ఆల్ఇన్ వన్ బుక్స్‌లో పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఆ పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి తెలిపారు. ఈ పుస్తకాలలో ఎస్ఏవిఎస్ టెస్ట్ క్లబ్ ఫౌండర్ మంగళగిరి నరసింహారావు 14000 అందజేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ మాధవి లత, పగడాల మహేష్, క్లబ్ ప్రెసిడెంట్ అడపాల అయ్యన్న, ఫాస్ట్ ప్రెసిడెంట్ రీజినల్ చైర్మన్ జోన్ చైర్మన్ నయాన రామకృష్ణ పాల్గొనడం జరిగిందని కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి తెలిపారు.

## రోటరీ క్లబ్ సైకిళ్లు పంపిణీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థినులకు ఐదు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం మాట్లాడుతూ సైకిళ్లు తీసుకున్న విద్యార్థినులు సమయపాలన పాటించి క్రమం తప్పకుండా స్కూలుకు హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిహెచ్ సురేష్, కార్యదర్శి లక్ష్మణ స్వామి, మాజీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు, కొత్త వాసు, కారంచేటి శివరాం ప్రసాద్, పద్మనాభుని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 30న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఈనెల 30 తేదీన శనివారం అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లులు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో డి.సురేష్ బాబు తెలిపారు. మండలంలో 6784 మంది వివిధ రకాల పెన్షన్ దారులకు రెండు కోట్ల 86లక్షల 46 వేల రూపాయలను ఈ సందర్భంగా పంపిణీ చేస్తున్నట్టు ఎంపీడీవో సురేష్‌బాబు వెల్లడించారు. డిసెంబర్ ఒకటవ తేదీన ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వం ముందస్తుగా శనివారం ఉదయం 5:30 నిమిషాలు నుండి అన్ని వర్గాల లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను సచివాలయ సిబ్బంది ఇంటింటా పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. లబ్ధిదారులు వారి గృహాల వద్ద ఉండి ఈ పెన్షన్లను అందుకోవాలని ఆయన పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందికి లబ్ధిదారులు సహకరించవలసిందిగా ఎంపీడీవో సురేష్ బాబు కోరారు.

## సిసి రోడ్లు, సైడ్ కాలు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో జగదీష్



మర్రిపూడి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో రూ.15లక్షలు ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల,సైడ్ కాలువల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్, పంచాయతీరాజ్‌శాఖ జె.ఇ జలయ్యలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాలయ్య మాట్లాడుతూ 55 మీటర్లు సీసీ రోడ్డు, 260 మీటర్లు సైడ్ కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు, నిర్మాణ పనులు పర్యవేక్షణలో సచివాలయం సిబ్బంది కూడా ఉంటారని జానయ్య తెలిపారు, సచివాలయం ఇంజనీరింగ్ అమృతవల్లి కూడా ఉన్నారు.

## ఆధార్ శిబిరం తనిఖీ



బల్లికురవ మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామ సచివాలయ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రం శిబిరాన్ని ఎంపీడీవో కుసుమ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో శిశు ఆధార్ కోసం నిర్వచించడం జరిగిందని తెలిపారు.

## సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించిన సర్వే నిర్వహించాలి



బల్లికురవ మేజర్‌న్యూస్: బల్లికురవ మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గురువారం ఎంపీడీవో కుసుమ కుమారి మరియు ఇఓఆర్డి ఆద్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్ మరియు అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. సన్న,చిన్న, మధ్య తరహా పరిశ్రమల కు సంబంధించిన సర్వే కు సంబంధించి పలు సూచనలు చేశారు.నేటి నుండి బల్లికురవ మండలంలోని అందరూ సచివాలయ సిబ్బంది సర్వే చేయవలసి ఉన్నదని మరియు సదరు సర్వేకు సంబంధించి బల్లికురవ మండలంలో ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి సదరు సర్వేను విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## రైతులు నూతన పంట రకాలను సాగు చేయాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: రైతు సోదరులు కాలను గుణంగా నూతన వంగడాల సాగు చేయాలనీ ప్రాంతీయ పరిశోధనా స్థానం లాం గుంటూరు ప్రధాన శాస్త్ర వేత్త మోహన్ రెడ్డి రైతులను తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాధికారి కార్యాలయంలో రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రమేష్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నారాయణ, యోగేశ్వరా రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవి తేజ, రైతులు పాల్గొన్నారు.





# ఒంగోలులో డిజె విస్తృత పర్యటన

## ఒంగోలులో నూతన ఆరామక్షేత్రం ప్రారంభం

## పలు శుభకార్యాలకు హాజరు, టిడిపి కుటుంబాలకు పరామర్శ





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ శుక్రవారం ఒంగోలులో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ముందుగా నగరంలోని 30వ డివిజన్‌లో 32 లక్షలతో నిర్మించిన ఆరామక్షేత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని హెటల్ వైప్యాలెస్‌లో పావులూరి మనోజ్‌కుమార్ కుమార్తె ఓణీల వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అక్కడ నుండి నగరంలోని పెర్నమిట్టలో ఇటీవల మరణించిన ఈదర మహేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అండగా ఉంటామని ఆ కుటుంబాన్ని ధైర్యం చెప్పారు. అనంతరం ముక్తినూతలపాడు గ్రామంలో ఇటీవల మరణించిన హెడ్‌కానిస్టేబుల్ కోమిటినేని విజ య్ కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. అక్కడ నుంచి కొప్పో లులో ఇటీవల రోడ్డు ప్రమా దంలో మరణించిన చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.











## ఏపి మైనార్టీ శాఖ సలహాదారులుగా షరీఫ్ బాధ్యతలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం మైనార్టీ నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ శాఖ సలహా దారులుగా ఎంఏ షరీఫ్ శుక్రవారం సచివాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రభుత్వ అధికారులతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ కపిల్ భాష, రాష్ట్ర అధికార ప్రతినిధి మైనార్టీ సెల్ షేక్ రఫీ, ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్లిం మైనార్టీ సెల్ షేక్ మోమిన్, ముల్ల షబ్బీర్ భాష, జిల్లా మైనార్టీ నాయకులు పాల్గొని పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## ఎన్ఎస్ఎస్ విభాగాన్ని తనిఖీ చేసిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి శుక్రవారం ఉదయం ఏ.కే.యూ లోని ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ విభాగాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉన్న ఫోటో ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్‌గా పని చేస్తున్న డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ జాతీయ సేవా పథకం ద్వారా గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు అనేక పర్యాయాలు ఆయనను ఘనంగా సత్కరిం చారు. జిల్లా కలెక్టర్ నుంచి నాలుగు పర్యాయాలు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి రెండు పర్యాయాలు ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ అధికారిగా అవార్డులను.అందుకున్నారు. ఒక పర్యాయం ఉత్తమ ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్తగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక బహుమతిని అందుకున్నారు. యూనివర్శిటీ పరిధిలో మొక్కల పెంపకాన్ని ఒక మహోత్సవంగా చేసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తికి విన్నవించారు. అనంతరం పక్కనే ఉన్న వ్యాయామ విద్య గదిని కూడా ఆయన తనిఖీ చేసి నిల్వ ఉన్న సామాగ్రిని పరిశీలించారు.

## గంటల వ్యవధిలోనే ల్యాప్‌టాప్ దొంగ అరెస్టు




ఒంగోలు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఒంగోలులోని క్విస్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతూ మంగమూరు రోడ్‌లో సుందర్‌నగర్‌లో ఉన్న పవిత్ర హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. నిన్న ఉదయం వారి రూంలో ల్యాప్‌టాప్ లను ఉంచి కాలేజీకి వెళ్లి తిరిగి వచ్చి చూడగా ల్యాప్‌టాప్‌లు కనిపించలేదు. గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకెళ్లారని ఒంగోలు తాలూకా స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు కేసు నమోదు చేసి ఒంగోలు తాలూకా సిఐ కె అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీను, కృష్ణ పావని, సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాలు పరిశీలించి గంటల వ్యవధిలోనే నిందతుడ్ని గుర్తించారు. అతని నుంచి మూడు ల్యాప్ టాప్ లను స్వాధీనం చేసుకొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు జిల్లా ఎస్పీకి, తాలూకా పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పొదిలికి చెందిన బర్నబాస్ (19) ఇతను ఒంగోలులోనే ఒక రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో గుమస్తాగా పనిచేస్తూ అదే హాస్టల్లో ఉంటున్నట్టు పోలీసులు తెలియజేశారు.

## రాత్రి వేళల్లో నిరాశ్రయుల వసతిగృహంలో ఆశ్రయం పొందండి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటిల్ రిమ్స్ నందు నూతనంగా నిర్మించిన 'పట్టణ నిరాశ్రయుల వసతి గృహం' ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఒంగోలు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ నిరాశ్రయుల వసతి గృహన్ని హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ తీసుకుంటున్న పేషెంట్ తరుపు బందువులు, రోడ్డు ప్రక్కన నివసించే, యాచకులు, రైల్వే స్టేషన్, బస్టాండ్ నందు పుట్ పాతుల మీద, రోడ్డు డివైడర్ మీద, షాప్‌ల ముందు పడుకొనే నిరాశ్రయులు రాత్రిసమయంలో వసతిగృహంలో బస చేయుటకు ఉపయోగించుకోవచ్చు. ఇక్కడ బెడ్స్, వాష్ రూమ్స్, టాయిలెట్లు రిఫ్రెష్ అవ్వటానికి రాత్రిలో నిద్రించటానికి ప్రయోజనకరంగా ఉన్నాయి. స్త్రీ పురుషులకు వేరు వేరుగా సేద తీరుటకు వసతి కలదు. ఈ నిరాశ్రయుల వసతి గృహన్ని ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని నిరాశ్రయులైన ప్రజలు ఉపయోగించుకొనుట ద్వారా అవాంఛనియ, ప్రమాదకార సంఘటనల బారిన పడకుండా, చలి, వర్షం వంటి వంటి ప్రకృతి సంబందించిన ఇబ్బందుల నుండి రక్షణ పొందాలని మెప్మా పిడి తేళ్ల రవికుమార్ కోరారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర మంతట వృద్ధులకు, వికలాం గులకు ఒకటవ తేదీ అందించే పెన్షన్ లను శనివారం పంపిణీ చేయనున్నట్లు భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్ వి రమణ తెలిపారు.శుక్రవారం ఆమె విలేకర్ల తో మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో వృద్ధులు మరియు వికలాంగులు పెన్షన్ అందక ఇబ్బందులు పడకుడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెన్షన్ లను నవంబర్ 30వ తేదీ పంపిణీకి సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు.

## చింతమోటు వైఎస్ఆర్సీపీ గ్రామపార్టీ అధ్యక్షునిగా రవిబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేర నూతన గ్రామపార్టీ కమిటీలను నియమిస్తున్నట్లు వేమూరు నియోజవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలిపారు.ఈ సంధ్భంగా శుక్రవారం భట్టిప్రోలు మండల పరిధిలోని చింతమోటు గ్రామంలో నూతన గ్రామ పార్టీ కమిటీని అశోక్ బాబు నియమించారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు కోరుకున్న వారినే వైఎస్ఆర్సీపీ గ్రామపార్టీ కమిటీలో సభ్యులుగా నియస్తున్నట్లు ఆయన తెలిపారు. చింతమోటు గ్రామ పార్టీ కమిటీకి నూతన అధ్యక్షునిగా జంపని రవిబాబు నియమితులు అవగా అధ్యక్షునితోపాటు నలుగురు ప్రధాన కార్యదర్శులను,నలుగురు కార్యదర్శులను గ్రామ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తో కూడిన నూతన కమిటీని నియమించారు.త్వరలో నూతన కమిటీ సభ్యులను అధికారికంగా ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలితా మల్లేశ్వర రావు,చింతమోటు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో వనభోజనాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యా యులు అందరూ కలిసి విద్యార్థులకు కార్తీకమాస వనభోజనాలు ఏర్పాటుచేశారు. రకరకాల పిండివంటల తో ఎంతో ఆహ్లాదకరంగా విందు భోజనాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి -2 బూదాటి సుధాకర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యా ర్థులకు - ఉపాధ్యాయులకు సన్నిహితం పెరుగు తుం దని, అందరూ కలిసి మెలిసి ఆహ్లాద వాతావరణం ఏర్ప డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యా యులు, రెండు ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యా యులు, సి.ఆర్.పిలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అధికారులతో సమీక్ష



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇంటి పన్ను రిజిస్ట్రేషన్ ప్రక్రియపై మండల స్థాయి అధికా రులతో సమీక్ష స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో డిఎల్‌పిఓ ఆర్.పద్మ అధికారితో మాట్లాడుతూ ఈ మండలంలో ఇంటి పన్నుల ఆన్లైన్ ప్రక్రియ చాలా తక్కువగా ఉందని పోగ్రాస్ పురోగతిని పెంచేందుకు అధికారులు సహకరిం చాలని ఆమె తెలిపారు. అనం తరం మండలంలో పలు గ్రామాలలో ఆన్లైన్ ప్రక్రియ సందర్శించారు. ఈమె వెంట ఈఓఆర్డి ఏడుకొండలు ఉన్నారు.

## ఘనంగా శివపార్వతుల శాంతి కల్యాణం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామ ప్రజల సుభిక్షం కోసం శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవం జరుపుతున్నాము అని చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విస్సం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి వెయ్యి మందికి అన్నదాన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక కళ్యాణ అర్థం గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గత నాలుగు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్యవైశ్య యువ జన సంఘం, మహిళా సంఘం వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ అభినవ కళ్యాణానంద భారతి స్వామి శ్రీశైలం నుండి విచ్చేసి కళ్యాణాన్ని పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి. ఈ కార్యక్రమంలో కొపిలవాయి శ్రీనివాసరావు, గొడవర్తి శ్రీ ఆంజనేయులు, నేరెళ్ల కాశీ, గొల్లపూడి అరుణ్ కుమారి, సంతోష్, మురళి, వేణు, నరేంద్ర, కొత్త మాసు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ పోటీలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా సి.సి.ఈ ఆదేశాల మేరకు కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ యాక్టివిటీస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ యాక్టివిటీస్ ప్రతి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి కళాశాలలో విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్, రంగోలి కాంపిటీషన్, పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్, డిబేట్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు, ఎన్.జయసింహ, జి.రమేష్, అతిథి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: సమాజంలోని పౌరులందరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెనుమూడి గ్రామ శివారు రావి అనంతవరంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, నిమ్న జాతుల వారిని కించపరిచే ఈ విధంగా ప్రవర్తించడం చట్టప్రకారం నేరమన్నారు. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని ప్రతి పౌరుడూ సమానత్వంతో మెలగాలన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు స్నేహభావంతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారం విజయ్, పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ ఓ పి ఆర్ డి ప్రసాదు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఇరిగేషన్ ఏఈ దానియేలు, వీఆర్వోలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వన సమారాధనతో గ్రామాల్లో ఐకమత్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్తీక వన సమారాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యం పెంపొందుతుందని ప్రముఖ వైద్యులు ఏవి సుబ్బారావు అన్నారు. శుక్రవారం జమిందార్ కోట నందు పద్మశాలియ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఉసిరి చెట్టుకి పూజలు చేసిన అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఏ.వి. మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాల్లో ఐకమత్యం పెరుగుతుందన్నారు. వన సమారాధన నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తి భావం స్నేహ భావం పెరుగుతుందన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఒకరికొకరు కలసి మెలసి జీవించడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి పొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణం రామమోహన రావు, జి.వి.నాగేశ్వరావు, పట్టెం శ్రీనివాసరావు, జొన్నాదుల శ్రీ నాగరాజు, మునగాల నాగేశ్వరావు, ఆకురాతి రామచంద్ర రావు, కౌతరపు నాంచారరావు, యంగళ సంజీవయ్య, పొలిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా



రేపల్లే, మేజర్‌న్యూస్: తెలుగుదేశం సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుందని టిడిపి నాయకులు వీరవల్లి శివరామకృష్ణ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో భీమా సౌకర్యం ఉందన్నారు. రూ.200 తో సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదంలో కార్యకర్త మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ 5 లక్షల భీమా అందజేయడం జరుగుతుందన్నారు. సాధారణ మరణం సంభవించినట్లయితే మట్టి ఖర్చుల నిమిత్తం రూ .10,000 ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఇప్పటికే 70 లక్షల మంది సభ్యత్వం నమోదు చేసుకున్నారని చెప్పారు. ప్రతి కార్యకర్త చెల్లించిన సభ్యత్వ రుసుం మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ది చేకూరే విధంగా యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి భీమ పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. చనిపోయిన కార్య కర్తలకు గతంలో ఇచ్చిన రూ 2లక్షల పరిహారం ప్రస్తుతం 5 లక్షలు చేశారని చెప్పారు. 2024-26 సభ్యత్వ నమోదు డిసెంబర్ 2వ తేదీతో ముగుస్తుందన్నారు. నియోజక వర్గం లోని టిడిపి కుటుంబ సభ్యులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

## 30న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



నిజం పట్నం, మేజర్‌న్యూస్: డిసెంబర్ 1వ తేదీన అందించాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను ఆరోజు ఆదివారం కావడంతో ఈనెల 30వ తేదీ శనివారం లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సచివాలయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలము లోని ఉన్న అన్ని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి రవిశంకర్, కార్యదర్శులు శ్రీనివాసరావు, మురళీకృష్ణ, ప్రవంతి, మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



పామూరు, మేజర్‌న్యూస్: రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్‌లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సూక్ష్మ పోషకాల నిల్వ పట్టికలను, భౌతిక విలువల పట్టికలను సమగ్రంగా తనిఖీ చేశారు. తనిఖీలలో ఎరువులకు సంబంధించిన అనుమతి పత్రాలను చూపకపోవడంతో రూ.2,51,580 విలువ చేసే 203 ఎరువుల అక్రమ నిల్వలను గుర్తించి వాటిని సీజ్ చేసి వాటి అమ్మకాలు చేయరాదని అమ్మకాలు నిలుపుదల చేసినట్లు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీలలో రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఒంగోలు అధికారి జె.కులశేఖర్, సిహెచ్ రవిబాబు, సీఐ సిహెచ్ నాగప్రసాద్, ఏవో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంఏవో కె.రాధా, రామారావు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేకులు తయారీపై విద్యార్థులకు అవగాహన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మండల కేంద్రమైన వెలిగండ్లలోని బెంగుళూరు బేకరీలో ప్రాజెక్టు వర్కుని నిర్వహించారు. 30 మంది విద్యార్థిని విద్యార్థులకు బేకరీలో చేసే కేకులు బిస్కెట్లు ఎలా తయారు చేస్తారని ప్రత్యక్షంగా చూపించి వారికి అవగాహన కల్పించారు. ఈ కల్పించిన వారిలో ఫుడ్ మాస్టర్ పవన్, పీఈటి మాస్టర్ సుమన్ పాల్గొన్నారు.

